## క్లుప్తంగా

### బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు

**జనగామ/లింగాలఘణపురం :** జనగామ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం ఆ పార్టీ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్త, జిల్లా ఉపాధ్యక్షుడు శివరాజ్‌యాదవ్, లింగాల ఘణపురం మండల కేంద్రానికి చెందిన మోత్కుపల్లి ఆగయ్య వేర్వేరుగా దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో దరఖాస్తుతోపాటు బయోడేటా అందించారు.

**ఘన్‌పూర్ టికెట్ కోసం..**

**స్టేషన్‌ఘన్‌పూర్ :** బీజేపీ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే టికెట్ కోసం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దుబాసి వాసుదేవ్ దరఖాస్తు చేసుకున్నారు.

### కమిటీ ఎన్నిక



**స్టేషన్‌ఘన్‌పూర్ :** టైల్స్, మార్బుల్స్, గ్రానైట్ వర్కర్ల సంఘం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కమిటీని డివిజన్ కేంద్రంలో ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బొజ్జ రాజు, దార రాజు, గాదె స్వామి, ముఖ్య సలహాదార్లుగా హఫీజ్, మారబోయిన రాజశేఖర్, నందనబోయిన మహేష్, తోట సోమయ్య అధ్యక్షుడుగా గై రాజు, ఉపాధ్యక్షుడుగా మునిగె రమణాకర్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల రాజు, ప్రచార కార్యదర్శిగా ఇదునూరి సమ్మయ్య, కోశాధికారిగా షాన్‌పాషా, పట్టణ కార్యదర్శిగా కలకోట ధినేష్, పట్టణ ఇన్‌చార్జ్‌గా లింగబోయిన రాజు ఎన్నికయ్యారు. జఫర్‌గఢ్, చిల్పూరు, రఘునాథపల్లి, ధర్మసాగర్, వేలేరు, లింగాల ఘనపురం ఇన్‌చార్జ్‌లుగా కలకోట ధినేష్, బట్టమేకల సురేష్, రాజు, దార రాజు, మారపాక జంపులు, కేమిడి భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు రాజు మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

### నియామకం



నాగభూషన్

**చిల్పూరు :** మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన పేరాల నాగభూషన్‌ను జాతీయ చేనేత ఐక్య వేదిక యూత్ విభాగం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్ ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా మీడియాతో నాగభూషన్ మాట్లాడారు. చేనేత కార్మికుల సమస్యలను జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. తనకు పదవి వచ్చేలా కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు చింతకింది కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలిపాడు.

### చర్చికి రూ.50 వేల సాయం



చర్చికి నగదు అందిస్తున్న కొండి వెంకట్‌రెడ్డి

**బచ్చన్నపేట :** మండల కేంద్రంలో చర్చి నిర్మాణానికి కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండి వెంకట్‌రెడ్డి ఆదివారం ప్రార్థనలో పాల్గొని రూ.50 వేల సాయం అందించారు. అలాగే కేసిరెడ్డిపల్లిలో బీరప్ప ఆలయ నిర్మాణానికి ఆ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ఇమ్మడి జితేందర్‌రెడ్డి రూ.10 వేలు, కొన్నె గ్రామంలో బంగారు మైసమ్మ ఉత్సవాలకు సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ రూ.5 వేల సాయం అందించారు.

**గంగాపురంలో..**

మండలంలోని గంగాపురం గ్రామంలో బందారం యాదగిరి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి రూ.10 వేల సాయం అందించారు. అలాగే భోనకొల్లూర్ గ్రామంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి సర్పంచ్ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.

### బాధిత కుటుంబానికి..



**చిల్పూరు :** మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన సాదం బక్క రామరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రాజయ్య ఆదివారం రూ.5 వేల సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ పుట్ట అంజనీదేవి, నాయకులు రవీందర్‌రెడ్డి, సాదం సమ్మయ్య ఉన్నారు.

**బీఆర్‌ఎస్ నాయకుడి ఆధ్వర్యంలో..**

బీఆర్‌ఎస్ నాయకుడు జక్కుల రాజయ్య ఆధ్వర్యంలో మరాజు కూతురుకు రూ.17,200 నగదు సాయం అందించారు. కార్యక్రమంలో నాయకుడు పుట్ట కిరణ్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాదం రవి, దొంత మల్లేశం, సాదం రఘు, మచ్చ మల్లేశం, సాంబరాజు, సాదం రాజు తదితరులు పాల్గొన్నారు.

---

జనగామ రూరల్ : నివాళులర్పిస్తున్న కృష్ణారెడ్డి



దేవరుప్పుల : కడవెండిలో నివాళులర్పిస్తున్న సర్పంచ్ బెల్లీనా



పాలకుర్తి : నివాళులర్పిస్తున్న నాయకులు



జనగామ రూరల్ : నివాళులర్పిస్తున్న శ్రీరాములు



# ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలి

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. జిల్లావ్యాప్తంగా ఐలమ్మ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె సేవలను స్మరించారు.

– సాక్షి నెట్‌వర్క్



లింగాల ఘణపురం: నివాళులర్పిస్తున్న నాయకులు



బచ్చన్నపేటలో..



తరిగొప్పులలో..



పాలకుర్తి టౌన్ : నివాళులర్పిస్తున్న నాయకులు



నర్మెట : నివాళులర్పిస్తున్న రజకులు



కొడకండ్ల : నివాళులర్పిస్తున్న నాయకులు



రఘునాథపల్లి : ఖిలాషాపూర్‌లో..



జఫర్‌గఢ్: గ్రంథాలయంలో..



స్టేషన్ ఘన్‌పూర్‌లో..

## పేద యువతి పెళ్లికి పుస్తెమెట్టెలు అందజేత

**రఘునాథపల్లి :** తల్లిదండ్రులను కోల్పోయిన పేద యువతి వివాహానికి మండలంలోని మండలగూడెం సర్పంచ్ ఉత్తెపు ఉమారాణి సత్యనారాయణ దంపతులు ఆదివారం పుస్తెమెట్టెలు అందజేసి ఔదార్యం చాటుకున్నారు. జనగామ మండలంలోని ఎల్లంల గ్రామానికి చెందిన శిరీష 15 ఏళ్ల క్రితమే తల్లిదండ్రులు బక్క లక్ష్మీ–రవిలను కోల్పోయింది. నాటి నుంచి ఆమె మండలగూడెంలో మేనమామ నక్క సత్తయ్య పోషణలో ఉంటోంది. వారూ పేదలే. ఈ క్రమంలో శిరీషకు ఆదివారం వివాహం నిర్వహించగా సర్పంచ్ దంపతులు పాల్గొని పుస్తెమెట్టెలు అందజేశారు. అనంతరం సర్పంచ్ ఉమారాణి సత్యనారాయణ మాట్లాడారు. పేదలకు తాము సాయం చేస్తామన్నారు.

**పెద్దమడూరులో..**

**దేవరుప్పుల :** మండలంలోని పెద్దమడూరుకు చెందిన పేద యువతి గోకారపు సునీత వివాహానికి యువనాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ సహకారంతో పుస్తెమెట్టెలు అందజేశారు. కార్యక్రమంలో ఆకవరం పెద్దారెడ్డి, బబ్బూరి యువసేన ప్రతినిధులు కారుపోతుల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారి రాములు, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, ,శ్రీకాంత్ గౌడ్ యువసేన సభ్యులు చంద్రగిరి సంపత్, బోరెం నరేందర్‌రెడ్డి, మానుపాటి ఉపేందర్, గోరుపెల్లి సంపత్‌రెడ్డి, జోగు మహేందర్, శ్రీశైలం, ఆకవరం రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి : పుస్తెమెట్టెలు అందజేస్తున్న సర్పంచ్

## ‘స్టేషన్’లో కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

**రఘునాథపల్లి :** రానున్న ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేద్దామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్ అన్నారు. వంద రోజులపాటు గ్రామాల్లో చేపట్టనున్న పార్టీ కార్యక్రమాలపై మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవీగౌడ్, నాయకులు తోటకూరి రమేష్, గుగులోతు కొమురల్లి, కావటి భాస్కర్‌యాదవ్, లోనె రవీందర్, పేర్ని రవి, జీడికంటి రాజ్‌కుమార్, కర్నె అశోక్, నీలం యువరాజ్, గొల్లూరి పృథ్వీ, ఇబ్రహీంపాషా, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గాదె రమేష్

## ‘రానున్న ఎన్నికల్లో గెలుపు ఖాయం’

**బచ్చన్నపేట :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు నల్లగోని బాలకిషన్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సీటును సాధించి గెలుపొందనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికుడైన నేపథ్యంలో ఆయనకే ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరు మహాత్మచారి, నాయకులు జంగిటి విద్యానాథ్, అల్వాల ఎల్లయ్య, ఇస్తారి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ అందజేత

**చిల్పూరు :** మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన ఇసురం చిన్న ఎల్లయ్య జ్ఞాపకార్థం పీచరకు చెందిన అతడి కూతురు–అల్లుడు రామంచ ప్రమీళ–అశోక్ దంపతులు మృతదేహాన్ని భద్రపర్చేలా వినియోగించుందుకు రూ.లక్ష విలువైన ఫ్రీజర్‌ను గ్రామ పంచాయతీకి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొట్టు మానస అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రమీళ అశోక్ మాట్లాడారు. ఇటీవల గ్రామంలో ఒకరు మృతి చెందగా మృతదేహాన్ని భద్రపర్చేందుకు ఫ్రీజర్ లేక ఇబ్బంది పడ్డ విషయాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే గ్రామ పంచాయతీకి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇసురం సారమ్మ, చెరిపెల్లి ఎల్లమ్మ, భాస్కుల పద్మ, లక్ష్మీ, ఎంపీటీసీ జీడి యూన్సీ, జీడి ఆనందం, కేశోజు వెంకట్రాజం, దార అశోక్ పాల్, స్వామి, సంపత్, రవీందర్, చేరాలు, యాదగిరి పాల్గొన్నారు.



ఫ్రీజర్ అందజేస్తున్న ప్రమీళ అశోక్ దంపతులు

### ‘పల్లా’కు టికెట్ రావాలని పూజలు



**చిల్పూరు :** బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే టికెట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రావాలని కోరుతూ యూత్ మండల అధ్యక్షుడు నారగోని రవిచంద్ర దంపతులు బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం పూజలు చేశారు. తొలుత యూత్ జిల్లా నాయకుడు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి ఆదేశాల మేరకు రవిచంద్ర దంపతులు 101 మెట్లకు కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేదమంత్రోచ్చారణల నడుమ పూజలు చేశారు. రావణ్, రమాకాంత్, కౌశిక్, ఉట్కూరి సునయ్, విక్షిత్ పాల్గొన్నారు.

### బీజేవైఎం మండల కమిటీ ఎన్నిక



మండల అధ్యక్షుడు కరుణాకర్

**దేవరుప్పుల :** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ మేరకు బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ పెద్దగాని రాజు వివరాలు వెల్లడించారు. అధ్యక్షుడిగా మడికొండ కరుణాకర్, ప్రధాన కార్యదర్శులుగా పూసల రాజు, కె.రమేష్, ఉపాధ్యక్షులుగా మహేష్, మహేందర్, లంగిడి రాజు, కార్యదర్శులుగా మొలుగూరి ఉదయ్, గుగులోతు సోమన్న, అనిల్, కోశాధికారిగా కె.రాజు ఎన్నికయ్యారు. అనంతరతం అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడారు. మండలంలో పార్టీ బలోపేతానికి కమిటీ ఆధ్వర్యంలో విశేష కృషి చేస్తామని చెప్పారు. తమ నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎమ్మెల్సీ కడియం పరామర్శ



**జఫర్‌గఢ్ :** మండల కేంద్రానికి చెందిన బైరి నర్సయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదివారం పరామర్శించారు. తొలుత నర్సయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల ప్రవంతి మొగిళి, శివయ్య, సర్పంచ్‌లు గార్లపాటి నీరజరెడ్డి, అశోక్, బీఆర్‌ఎస్ నాయకులు అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.

**పలుగులతండాలో..**

**కొడకండ్ల :** మండలంలోని పలుగులతండాకు చెందిన రాజమ్మ, నేజీ మృతి చెందగా బాధిత కుటుంబాలను బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింధె రామోజీ ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములునాయక్, నాయకులు శ్రీను, దుర్గయ్య, కిషన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

### ‘రేషన్’లో ప్లాస్టిక్ బియ్యం..

**దేవరుప్పుల :** రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ పోలిన గింజలు వచ్చాయంటూ సోషల్ మీడియాలో కలకలం రేపిన ఘటన మండలంలోని కామారెడ్డిగూడెంలో ఆదివారం చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన గోరోజు పుష్పనీల–సోమయ్య దంపతులు గతనెల తీసుకొచ్చిన రేషన్ బియ్యాన్ని ఆదివారం నీటిలో నానబెట్టగా అవి తేలడంతో ప్లాస్టిక్ మాదిరిగా ఉన్నాయంటూ వంట చేయడాన్ని మానేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సివిల్ సప్లయ్ అధికారులు రోజారాణి, సంధ్య వివరణ ఇచ్చారు. అవి ఫోర్టిఫైడ్ రైస్‌గా తెలిపారు. ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**జనగామ రూరల్ :** సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయడంతోపాటు రెగ్యులర్ చేసి ఇతర సమస్యలు సైతం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా నాయకుడు బైరగోని దయాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన దీక్ష ఆదివారం ఏడో రోజుకు చేరుకుంది. ఉద్యోగులు అర్ధనగ్న నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడారు. ఇతర శాఖల ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ తమను విస్మరించడం సరికాదన్నారు. ఏళ్ల తరబడిగా వెట్టిచాకిరీ చేస్తున్నామని వాపోయారు. విపరీతమైన పని భారం ఉందని తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రెడ్డి, రమేష్, హరిలాల్, రవి, రాజయ్య, రాజు, నర్సింహులు, లక్ష్మీ, పుష్పలత, యాకస్వామి, రాఘవులు, స్వప్న, పెంటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

## కాంగ్రెస్ హయాంలోనే పేదల సంక్షేమం

**కొడకండ్ల :** కాంగ్రెస్ హయాంలోనే పేదల సంక్షేమానికి బాటలు పడ్డాయని టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పాకాల గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిరంజన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత తరహా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. గతంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకుర ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పని చేసి రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కమిటీ అధ్యక్షుడిగా యుగంధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గంగధరి ఎల్లయ్య, పల్లె నారాయణ, ప్రధాన కార్యదర్శిగా మాదారపు ఎల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షుడిగా సాంబయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మహేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా యాకూబ్‌రెడ్డి, మహిళ విభాగం అధ్యక్షురాలిగా శోభారాణి, యూత్ అధ్యక్షుడిగా నారెడ్డి అమరేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, నాయకులు సోమనర్సయ్య, కిషన్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవీందర్, అంజయ్య, వంశీకృష్ణ, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కమిటీని అభినందిస్తున్న నిరంజన్‌రెడ్డి

## ప్రజల మనోభావాలకు ప్రాధాన్యం

● ఘనంగా మైసమ్మ పండుగ

**జఫర్‌గఢ్ :** ప్రజల మనోభావాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే రాజయ్య తెలిపారు. డలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రజలు ఆదివారం మైసమ్మ పండుగ నిర్వహించగా ఆయన పాల్గొని పూజలు చేశారు. తొలుత మైసమ్మ తల్లి వద్ద ఎమ్మెల్యే రాజయ్య కొబ్బరికాయ కొట్టారు. అనంతరం మొక్కులు చెల్లించారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమ్మతల్లి బోనాలు**

**చిల్పూరు :** మండలంలోని శ్రీపతిపల్లిలో ముదిరాజ్ కులస్తులు ఆదివారం పెద్దమ్మతల్లి బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సైనికుడు కల్నల్ భిక్షపతి ముదిరాజ్ హాజరై బోనం ఎత్తుకుని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గుర్రం వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు జంగిటి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**పోచమ్మ బోనాలు**

మండలంలోని పలు గ్రామాల్లో పోచమ్మ బోనాలు నిర్వహించారు. నష్కల్‌లో సర్పంచ్ కర్ణకంటి స్వప్న వెంకటేష్, గ్రామస్తులు బోనంతో ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగరి రవి, రంగు రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపూర్‌లో**

**రఘునాథపల్లి :** మండలంలోని ఇబ్రహీంపూర్‌లో పోచమ్మ బోనాలు నిర్వహించారు. ట్రాక్టర్లతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. పోచమ్మ తల్లికి కోళ్ల బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి ఊరుమ్మడిగా డప్పుచప్పుళ్లతో మహిళలు ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. సర్పంచ్ దొరగొల్ల అయిలమ్మ, ఉపసర్పంచ్ నూనె ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట :** మండలంలోని పలు గ్రామాలల్లో ఆదివారం పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, కాటమయ్య తదితర గ్రామదేవతలకు బోనాలు నిర్వహించారు. బైండ్ల కులసస్తులు జమిడిక చప్పుళ్లతో, ఒగ్గు డోళ్ల విన్యాసాలతో, శివసత్తుల పూనకాలతో బోనాలతో బయలల్దేరగా బోనాలపై దీపాలను వెలిగించడం జనాన్ని ఆకర్షించింది. ప్రజలు గ్రామ, కులదేవతలకు మొక్కులను చెల్లించుకున్నారు.

**నర్మెట :** ప్రజలు మట్టిపటువలల్లో పొంగళి వండి మూతకంచుల్లో దీపాలు పెట్టి మామిడి, వేపకొమ్మలతో అలంకరించిన బోనాలతో పోచమ్మ, ఎల్లమ్మ, మహంకాళి, దుర్గమ్మ ఆలయాలకు చేరుకుని అమ్మవార్లకు పసుపు, కుంకుమలతోపాటు కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



జఫర్‌గఢ్: మైసమ్మకు కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



చిల్పూరు : పోచమ్మ బోనాలతో వస్తున్న సర్పంచ్ కర్ణకంటి స్వప్న, తదితరులు



రఘునాథపల్లి : బోనాలతో వెళ్తున్న మహిళలు



నర్మెటలో..

### ఏసీపీకి సన్మానం

**స్టేషన్‌ఘన్‌పూర్ :** స్థానిక ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్.శ్రీనివాసరావును మండలంలోని పాంనూర్ గ్రామానికి చెందిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ సేవా సంఘం అధ్యక్షుడు కలకోల రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం ఆయన కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకులు కలకోల యాదగిరి, కలకోల శివకుమార్, దాసు, పలాటి సునీల్, కలకోల రఘు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఏసీపీని సన్మానిస్తున్న నాయకులు